సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

w. suryaa.com

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025





# అయితే దేవిశ్రీ లేదంటే తమన్



suryachitramagazine@gmail.com






శుక్రవారం14 ఫిబ్రవరి 2025







# అయితే దేవిశ్రీ లేదంటే తమన్

**బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ అయినా... డిజాస్టర్ అయినా.. కేవలం వారిద్దరికే అవకాశం...మరి ఇండస్ట్రీలో ఇంకా సంగీత స్వరాలు అందించే దర్శకులు లేరా అంటే కోకొల్లలు..చిన్న సంగీత దర్శకుల తమ మ్యూజికల్ మ్యాజిక్‌తో సత్తాచాటారు. ఉదాహరణకి చిన్నాదాన నీకోసం... అంటూ అనూప్.. హ్యాపీడేస్ అంటూ మిక్కీజేమేయర్ సైలెంట్‌గా వచ్చి అద్భుతాలను సృష్టించారు. కానీ వీరికి అవకాశాలు ఎక్కడ... అసలు ఎందుకు రావడం లేదు... నిజంగానే చిత్ర పరిశ్రమలో ఉండే కొన్ని శక్తులు సంగీతానికి అడ్డు పడుతున్నాయా.. అసలు ఎందుకు కొత్త వాళ్ల సప్త స్వరాలు వినడం లేదు.. అనేది ఈ స్పెషల్ స్టోరీలో తెలుసుకుందాం...**

తెలుగు ఇండస్ట్రీలో మ్యూజిక్ డైరెక్టర్స్ అంటే అయితే థమన్.. లేదంటే దేవీ శ్రీ ప్రసాద్ పేర్లు మాత్రమే ఎక్కువగా వినిపిస్తుంటాయి. ఇప్పటికీ వాళ్లే రేసులో ముందున్నారు. వీళ్ళ తర్వాత కీరవాణి లాంటి వాళ్లున్నారు. ఎస్ఎస్ తమన్, దేవిశ్రీప్రసాద్ గత దశాబ్ధ కాలానికి పైగా వీరిద్దరూ టాలీవుడ్‌ని ఏలుతున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకరుగా వీరిద్దరూ పేరు గాంచారు. ఏ టాప్ హీరో అయినా వీరికే అవకాశం ఇస్తున్నారు. ఏ డైరెక్టర్ అయినా మ్యూజిక్ డైరెక్టర్‌గా వీరిద్దరినే పెట్టుకుంటున్నారు. అయితే... తమన్ లేదా దేవిశ్రీ ప్రసాద్ వీళ్ళిద్దరికే ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి. దీంతో ఈ విషయంపై కొంత మంది మ్యూజిక్ డైరెక్టర్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలె సీనియర్ సంగీత దర్శకులు మణిశర్మ కూడా ఈ విషయంపై కాస్త ఘాటుగానే స్పందించారు. ఈ మధ్య కాలంలో సినిమాలన్నీకీ మ్యూజిక్ అందించే అవకాశం ఎక్కువగా వీరిద్దరికే లభిస్తుందని కాస్త ఆవేదన వ్యక్తం చేశారు. దేవిశ్రీకి, తమన్‌కి అవకాశం ఇవ్వడం తప్పని అనసుగాని..మాలాంటి సీనియర్ దర్శకులను కూడా నేటి దర్శకులు దృష్టిలో పెట్టుకుంటే బావుం టుందని అన్నారు. పది సినిమాలు ఉంటే ఆరు లేదా ఏడు చిత్రాలు వారికి ఇచ్చినా అందులో కనీసం రెండో..ఒకటో మాలాంటి వారికి అవకాశం కల్పిస్తే బావుంటుందని ఇటీవలె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలా మార్పు ఉండడంతో సంగీత ప్రియులకు కూడా కాస్త ఛేంజ్ ఉంటుందని అన్నారు.

ఒకప్పుడు మ్యూజిక్ డైరెక్టర్స్ అంటే కొంతమంది దర్శకులకి కొంతమంది సంగీత దర్శకులు మౌల్డ్ అయిపోయి ఉండేవారు. ఉదాహరణకి తేజకి ఆర్.పి. పట్నాయక్.. అలాగే మణిరత్నంకి ఏ.ఆర్.రెహమాన్. ఇలా ఉండే వారు. మరి ఇప్పుడు ట్రెండ్ మారింది. ఎక్కువగా అవకాశాలన్నీ దాదాపుగా వీరిద్దరికే వస్తున్నాయి. అలాగే ఈ మధ్య కొత్తగా వచ్చిన మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్ సిసిరి యోల్. ఆయన కూడా చాలా అద్భుతమైన సంగీతాన్ని అంది స్తున్నారు. ఇక బీమ్స్ ఎక్కువగా సంపత్‌నంది చిత్రాలకు సంగీతాన్నంది చేవారు. ప్రస్తుతం ఆయన అనిల్ రావిపూడి, చిరంజీవి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాకు సంగీతాన్ని అందించే అవకాశం లభించింది. అదే విధంగా అనిరుద్ గౌతమ్ తిన్ననూరి మ్యూజిక్ అనే చిత్రానికి సంగీతాన్ని అందిస్తు న్నారు. మెల్లగా కొత్త సంగీతం తెలుగులో వినిపిస్తున్నాయి. ఈ మధ్య సినిమా సినిమాకు ఇతర భాషా సంగీత దర్శకులను కూడా మేకర్స్ తెచ్చుకుంటున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్, అజినీష్ లోక్‌నాథ్, జేక్స్ బిజాయ్, జివి ప్రకాశ్ కుమార్, యువన్ శంకర్ రాజా, అనిరుథ్.. ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగులో ఇప్పుడు చాలా మంది కొత్త పేర్లు వినిపిస్తున్నాయి. కానీ ఎవ్వరికి తగిన అవకాశాలు మాత్రం రావడం లేదని వారిలో వారే మదనపడుతున్నారు. కాంతార ఫేమ్ అజినీష్ విరూపాక్షతో మాయ చేసారు.. ఆ తరువాత మంగళవారం అంటూ వచ్చారు. జివి ప్రకాశ్ చాలా రోజుల తర్వాత తెలుగులో బిజీ అయ్యారు. కొన్నిసార్లు కేవలం పాటలతో హిట్ అయిన సినిమాలు కూడా ఉంటాయి. సినిమాలో అంతటి ముఖ్యపాత్ర పోషించే సంగీత దర్శకుల పారితోషికం ఒకప్పుడు చాలా తక్కువగా ఉండేది. కానీ కాలంతో పాటు వాళ్లు కూడా తమ రెమ్యునరేషన్ పెంచేసారు. దేవీ శ్రీ ప్రసాద్ లాంటి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లు హీరోల రేంజ్‌లోనే పారితోషికం అందుకుంటున్నారు. అలాగే థమన్, అనిరుథ్ లాంటి వాళ్లు కూడా కోట్లల్లోనే పారితోషికం పుచ్చుకుంటున్నారు. థమన్ రేటుని అందరూ భరించలేరు. దేవీ శ్రీ ప్రసాద్ ప్రతి ఆల్బమ్‌కి మంచి మ్యూజిక్ ఇస్తాడని నమ్మకం లేదు. పైగా రెమ్యూనరేషన్ కూడా ఎక్కువే. అయినప్పటికీ అవకాశాలు మాత్రం వీరిద్దరికే ఎక్కువ. స్టార్ హీరోల సినిమాలు భారీ బడ్జెట్, క్రేజీ ప్రాజెక్ట్స్ అంటే దేవిశ్రీప్రసాద్, తమన్ పేర్లే ఎక్కువగా వినిపిస్తుంటాయి. ఈ కంపోజర్స్ బిజీగా ఉన్నా, టైంకి ట్యూన్స్ ఇవ్వకపోయినా, వీరి వల్ల దర్శక నిర్మాతలు ఇబ్బంది



సినిమా ప్రత్యేక అనుబంధం
సేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025






పడినా పర్లేదు ఛాన్సులు ఇస్తూనే ఉంటారు. కానీ మంచి ఆల్బమ్స్ ఇచ్చిన మ్యూజిక్ డైరెక్టర్లపై అవుట్ ఆఫ్ ఫోకస్ చేస్తున్నారు. అందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ మిక్కిజేమేయర్ హ్యాపీడేస్, మహానటి, మిస్టర్ బచ్చన్ ఇవి చాలవా తన టాలెంట్ ఏంటో చెప్పడానికి కానీ రీసెంట్ టైమ్స్‌లో భారీ ప్రాజెక్ట్ కానీ ఏ టాప్ హీరోతో అవకాశం రాలేదు.

యంగ్ అండ్ డైనమిక్ మ్యూజిక్ డైరెక్టర్లకు కొదవ లేదు. అనూప్ రూబెన్స్ నుండి రీసెంటగ్‌గా ట్రెండ్ సృష్టిస్తున్న భీమ్స్ సిసిరోలియో వరకు బెస్ట్ ఆల్బమ్స్ ఇవ్వడమే కాదు సినిమాను హిట్ బాట పట్టిస్తున్నారు. పాటలను చార్ట్ బస్టర్లుగా నిలిపారు. సాంగ్లే కాదు బ్యాగ్రౌండ్ స్కోర్‌తో కూడా సినిమాను నిలబెట్టిన కాంపోజర్స్. కానీ భారీ బడ్జెట్ చిత్రాల విషయానికి వచ్చేసరికి వీరు కనిపించడం లేదు. శేఖర్ చంద్ర, శ్రీచరణ్ పాకాల, చైతన్య భరద్వాజ్, వివేక్‌సాగర్ వీరంతా చార్ట్ బస్టర్స్‌తో మ్యూజిక్ లవర్స్‌ను ఉర్రూతలూగించారు. కానీ గ్రేడ్ 2,3 కంపోజర్లుగా మిగిలిపోయారు. మిగతా మ్యూజిషన్స్ మ్యాజిక్ చేయగలరో లేదో తెలియాలంటే, పెద్ద ప్రాజెక్టులైనా, బడా హీరోలైనా ఛాన్స్ ఇవ్వాలిగా. అప్పుడే కదా తమ టాలెంట్ ఏంటో ప్రూవ్ చేయగలరు.





### తమన్‌కి బాలయ్య గిఫ్ట్ ...

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ, సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్ కాంబోలో వచ్చిన 'డిక్టేటర్', 'అఖండ', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి', 'డాకు మహారాజ్' సినిమాలు బాక్సాఫీస్ ను షేక్ చేశాయి. బాలయ్య సినిమాకు తమన్ ఇచ్చే మ్యూజిక్ ఓ రేంజ్ లో ఉంటుందని.. సినిమాతో పాటు వ్యక్తిగతంగా కూడా బాలకృష్ణ, తమన్ ల మధ్య మంచి రిలేషన్ ఉంది. ఇక తాజాగా తమన్ కు బాలకృష్ణ ఓ సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చారు. ఖరీదైన పోర్షే కారును బహుమతిగా ఇచ్చారు బాలయ్య. అలాగే కెరీర్ పరంగా మరెన్నో విజయాలు అందుకోవాలని యువ సంగీత దర్శకుడిని ఆశీర్వదించారు. తమన్ కు బాలకృష్ణ కారు బహుమతిగా ఇస్తున్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ పక్క తమన్‌ను కాపీ క్యాట్ అంటూనే తమన్‌ని ఎందుకు ఎంకరేజ్‌చేస్తారో అని సోషల్ మీడియాలో వాదనలు వినిపిస్తున్నాయి.

దీనిపై జరిగే చర్చ ఏమిటంటే.. దేవిశ్రీప్రసాద్, తమన్ ఇండస్ట్రీలో కీలకంగా ఉన్న వర్గానికి దగ్గరి వారు అనే టాక్ కూడా ఉంది. ఎవరికి ఎంత దగ్గరైనా.. సంగీత ప్రియులు మాత్రం ఏదో కొత్తదనాన్ని ఒక్కో కొత్త సినిమాలో కోరుకుంటూనే ఉంటారు. అందుకే.. కొత్త మ్యూజిక్ డైరెక్టర్లకు కూడా అవకాశం ఇస్తే.. తమ సత్తా నిరూపించుకున్నవారు ఇండస్ట్రీలో నిలబడుతారు.. పాత పద్ధతిలో కాపీ కొట్టేవారు వెనక్కి వెళ్లిపోతారు. దర్శక, నిర్మాతల్లారా.. ఇలా కూడా ఓసారి అవకాశం ఇచ్చి చూడాలి అని నెటిజన్లు వాపోతున్నారు.



ఒకప్పుడు మ్యూజిక్ డైరెక్టర్స్ అంటే కొంతమంది దర్శకులకి కొంతమంది సంగీత దర్శకులు మౌల్డ్ అయిపోయి ఉండేవారు. ఉదాహరణకి తేజకి ఆర్.పి. పట్నాయక్.. అలాగే మణిరత్నంకి ఏ.ఆర్.రెహమాన్. ఇలా ఉండే వారు. మరి ఇప్పుడు ట్రెండ్ మారింది. ఎక్కువగా అవకాశాలన్నీ దాదాపుగా వీరిద్దరికే వస్తున్నాయి. అలాగే ఈ మధ్య కొత్తగా వచ్చిన మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్ సిసిరి యోల్. ఆయన కూడా చాలా అద్భుతమైన సంగీతాన్ని అంది స్తున్నారు. ఇక బీమ్స్ ఎక్కువగా సంపత్‌నంది చిత్రాలకు సంగీతాన్నంది చేవారు. ప్రస్తుతం ఆయన అనిల్ రావిపూడి, చిరంజీవి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాకు సంగీతాన్ని అందించే అవకాశం లభించింది. అదే విధంగా అనిరుద్ గౌతమ్ తిన్ననూరి మ్యూజిక్ అనే చిత్రానికి సంగీతాన్ని అందిస్తు న్నారు. మెల్లగా కొత్త సంగీతం తెలుగులో వినిపిస్తున్నాయి. ఈ మధ్య సినిమా సినిమాకు ఇతర భాషా సంగీత దర్శకులను కూడా మేకర్స్ తెచ్చుకుంటున్నారు.






సాన్య మల్హోత్రా



మహా కుంభ మేళాలో పుణ్య స్నానం ఆచరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు, సతీమణి శ్రీమతి అనా కొణిదెల గారు. ఈ పుణ్య స్నాన కార్యక్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి తనయుడు శ్రీ అకీరా నందన్, ప్రముఖ దర్శకులు శ్రీ త్రివిక్రమ్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వంటి ఎందరినో తెలుగు తెరకు పరిచయం చేసిన కృష్ణవేణి

**విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు, గానగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు, గాయని పి. లీలా వంటి ఎంతోమందిని తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసిన అలనాటి తొలితరం కథానాయకి, నటి, నిర్మాత సి. కృష్ణవేణి (101) 16 ఫిబ్రవరి 2025 ఆదివారం తెల్లవారు ఝామున 4 గంటలకు హైదరాబాద్ ఫిల్మ్ నగర్ లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. వయోభారం వల్ల ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని సిటీన్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందారు. అలనాటి తెలుగు చలనచిత్ర నాయకి, నిర్మాత, గాయని, ప్రతిభకల అనేక మందికి తెలుగు తెరకు పరిచయం చేసిన సహృదయం కల చక్కటి నటీమణి శ్రీమతి కృష్ణవేణి.**

బాల్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా పంగిడిలో కృష్ణవేణి 24 డిసెంబర్ 1924లో జన్మించారు. ఈమె తండ్రి కృష్ణారావు డాక్టర్‌గా పనిచేసేవారు. కృష్ణవేణి చిన్నతనం నుంచే నటనపై ఆసక్తితో నాటక రంగంలో ప్రవేశించి ప్రహ్లాద, ధ్రువుడు ఇత్యాది వేషాలు వేసి బహుమతులు అందుకున్నారు. 1936లో 'అనసూయ' అనే సినిమాలో బాల నటిగా సినీ రంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. నటిగానే కాకుండా నేపథ్య గాయనిగా కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె పాటలు ఆ రోజుల్లో ప్రేక్షకులను విశేషంగా అలరించేవి.బాల్యం నుండి నాటకాలంటే కృష్ణవేణికి ఆసక్తి ఎక్కువ. బాల తారలతో 'అనసూయ' చిత్రాన్ని రూపొందించాలని భావించిన దర్శకులు సి. పుల్లయ్య రాజమండ్రిలో కృష్ణవేణి నటించిన 'తులాభారం' నాటకాన్ని చూసి టైటిల్ రోల్ కు ఆమెను ఎంపిక చేశారు. 1936లో నిర్మించిన సతీఅనసూయ చిత్రంలో కృష్ణవేణి తొలిసారిగా వెండితెలరపై కనిపించారు. అలా బాలనటిగా పలు చిత్రాల్లో నటించారు. అప్పుడు కృష్ణ వేణి వయసు పది సంవత్సరాలు. ఈ సినిమా నిర్మాణం మొత్తం కోల్‌కత్తాలో జరిగింది. ఈ సినిమాలో దాదాపు 60మంది బాల బాలికలు నటించారు. ఆ తర్వాత తిరిగి రాజమండ్రి వచ్చిన నాటకాలు వేయడం ప్రారంభించింది. అదే సమయంలో ఆమె తండ్రి కన్నుమూశారు. దాంతో తల్లి, చిన్నానల ప్రాపకంలో పెరిగింది. 1937లో సి.ఎస్.ఆర్. ఆంజనేయులు ఆమెను ప్రోత్సహిస్తూ చెన్నైకు తీసుకెళ్ళారు. ఆ సమయంలో ఆమె 'తుకారం' సినిమాలో నటించారు. అలా కొన్ని చిత్రాలలో బాల నటిగా రాణించారు.

కథానాయకిగా కృష్ణవేణి

సినిమా అవకాశాల్లో భాగంగా కృష్ణవేణి కుటుంబం చెన్నైలో స్థిరపడింది. చనిపోయే నాటికి ఆమె హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. కృష్ణవేణి హీరోయిన్ గా నటించిన తొలి చిత్రం 1938లో విడుదలైన 'కచదేవయాని'. మీర్జాపురం రాజా వారి బేనర్‌లో ఆమె జీవనజ్యోతి చిత్రంలో ప్రధాన కథానాయకిగా నటించి గొప్ప పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత ఆమె దాదాపు 15 సినిమాలలో నటించారు. 1939లో 'మహానంద' చిత్రంలో నటిస్తుండగా ప్రసిద్ధ దర్శకనిర్మాత మీర్జాపురం రాజా (మేకా రంగయ్య) తో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారి 1940లో వీరు విజయవాడలో వివాహం చేసుకున్నారు. ఇద్దరి మధ్య 29 సంవత్సరాల వయస్సు అంతరం ఉన్న వీరిది ప్రేమవివాహం. వివాహానంతరం కృష్ణవేణి భర్త కోరిక మేరకు బయటి చిత్రాలలో నటించలేదు. సొంత చిత్రాల్లోనే నటించారు. అప్పటి వరకు మీర్జాపురం రాజా జయా పిక్చర్స్ బ్యానర్‌పై సినిమాలు నిర్మించారు. వివాహం అనంతరం దాన్ని శోభనాచల స్టూడియోస్‌గా పేరు మార్చారు. ఈ బేనర్‌లో నిర్మించిన దక్షయజ్ఞ (1941), గొలభామ (1947), లక్ష్మమ్మ (1950) ఇత్యాది చిత్రాల్లో కృష్ణవేణి నటించారు.



అలానే తమ శోభనాచల స్టూడియోస్ వ్యవహారాలను పర్యవేక్షించారు. అదే బ్యానర్ లో పలు చిత్రాలను నిర్మించారు. ఈ బ్యానర్ లో వచ్చిన తొలి సాంఘిక చిత్రం 'జీవనజ్యోతి' ద్వారానే చదలవాడ నారాయణరావు హీరోగా పరిచయం అయ్యారు. ఆ తర్వాత కృష్ణవేణి హీరోయిన్‌గా తెలుగు దాదాపు 15 సినిమాల్లో నటించారు. వీటితోపాటు తమిళ, కన్నడ చిత్రాల్లో నటించారు. మోహినీ రుక్మాంగద, కచదేవయా, మహానంద, జీవన జ్యోతి, దక్షయజ్ఞం, భీష్మ, బ్రహ్మరథం, మదాలస, మనదేశం, గొల్లభామ, ఆహుతి, లక్ష్మమ్మ, ఇత్యాది అనేక తెలుగు చిత్రాల్లో కృష్ణవేణి నటించి మెప్పించారు.

గాయనిగా కృష్ణవేణి

నటిగా కెరీర్ ప్రారంభించినప్పుడే కృష్ణవేణి తన పాటలను తానే పాడుకున్నారు. విశేషం ఏమంటే ఆమె 'కీలుగుర్రం' సినిమాలో అంజలీదేవికి నేపథ్యగానాన్ని అందించారు. తరువాత 'బాలమిత్రుల కథ' చిత్రానికి ఆమె గాయనిగా పనిచేశారు. కృష్ణవేణి అనేక చిత్రాలలో నటించారు. అయితే ఆమెకు గొప్ప గుర్తింపును తెచ్చిపెట్టిన సినిమాలు 'లక్ష్మమ్మ, గొల్లభామ'. త్రిపురనేని గోపీచంద్ 'లక్ష్మమ్మ' చిత్రాన్ని తొలుత మాలతీతో మొదలు పెట్టినప్పటికీ ఆ ప్రాజెక్ట్ నిలిచిపోయింది. దాన్ని శోభనాచల స్టూడియోస్ కొనసాగించింది. దాంతో అందులో కృష్ణవేణి నాయికగా నటించారు. ఈ సినిమాకు పోటీగా అంజలీదేవి నాయికగా 'శ్రీ లక్ష్మమ్మ కథ' ప్రారంభమైంది. రెండూ పోటాపోటీగా ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. చివరకు కృష్ణవేణి నటించిన 'లక్ష్మమ్మ' చిత్రమే ప్రేక్షకాదరణ పొందింది. ఇక 1947లో వచ్చిన 'గొల్లభామ' నటిగా కృష్ణవేణికి అఖండ కీర్తి ప్రతిష్ఠలను తెచ్చిపెట్టింది.



విశేషం ఏమంటే కేవలం కథానాయిక పాత్రలే కాకుండా భిన్నమైన పాత్రలను చేయాలని కృష్ణవేణికి ఉండేది. ఆమె 'తిరుగుబాటు' అనే సినిమాలో వ్యాంప్ పాత్రను పోషించారు.

**వివాహం**

కృష్ణవేణి కథానాయకిగా ఉన్నతస్థానంలో ఉన్న సమయంలోనే నిర్మాత మీర్జాపురం రాజా (మేకా రంగయ్య)ని వివాహం చేసుకున్నారు. ఆ తరు వాత భర్తతోకలిసి చాలా చిత్రాలు నిర్మించారు. నటిగా, నిర్మాతగా బహు ముఖంగా రాణిస్తున్నప్పటికీ మన సంప్రదాయాలకు పెద్ద పీఠ వేస్తూ జానపద గీతాలకు కృష్ణవేణి ప్రాధాన్యత ఇచ్చేవారు. 1942లో కృష్ణవేణి, మీర్జాపురం రాజా దంపతులకు అనూరాధాదేవి జన్మించారు. కృష్ణవేణి స్వయంగా తన కుమార్తె మేకా రాజ్యలక్ష్మీ అనురాధ పేరు మీదుగా ఎంఆర్‌ఏ ప్రొడక్షన్స్ ను స్థాపించారు. సొంత బ్యానర్ లో మనదేశం (1949), లక్ష్మమ్మ (1950), దాంపత్యం (1957), గొల్లభామ (1947), భక్త ప్రహ్లాద (1942) వంటి చిత్రాలను నిర్మించారు. కుమార్తె పేరుతో ఎం.ఆర్.ఎ. అనే బ్యానర్ ను స్థాపించి ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో కృష్ణవేణి 'మనదేశం' చిత్రాన్ని నిర్మించారు. భర్త ద్వారా కృష్ణవేణి స్థాపించిన సంస్థ జయా పిక్చర్స్. ఆ తరువాతి కాలంలో దీన్ని శోభనాచల స్టూడియోస్‌గా నామకరణం చేశారు. ఆమె కుమార్తె అనూరాధా దేవి తల్లి అడుగుజాడల్లో నడుస్తూ తరవాతి కాలంంలో పలు విజయవంతమైన 17 చిత్రాలను నిర్మించారు. శ్రీవారి ముచ్చట్లు, రాముడు కాదు కృష్ణుడు, రాముడే రావణుడైతే, ఇల్లాలే దేవత, ఆలయదీపం ఇత్యాచిత్రాలను అనూరాధ నిర్మించారు.

1949లో తెలుగు సినిమా చరిత్రలో మైలురాయిగా నిలిచిన మనదేశం చిత్రాన్ని బెంగాలీ భాషలో వచ్చిన 'విప్రదాసు' నవల ఆధారంగా రూపొందిం చారు. ఈ చిత్రం ద్వారానే విశ్వవిఖ్యాత డాక్టర్ నందమూరి తారక రామారా వును వెండితెరకు పరిచయం చేశారు. ఈచిత్రం ద్వారనే మరో మహానటుడు ఎస్వీ రంగారావును, అమరగాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావులను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఆ తర్వాత పి. లీల, జిక్కీ ఇత్యాది గాయనీమణులను, దర్శకుడిగా ఎర్రా అప్పారావును ప్రేక్షకుల ముందుకు కృష్ణ వేణి తీసుకొచ్చారు. 1957 లో కృష్ణవేణి నిర్మాతగా తీసిన చివరి చిత్రం దాంపత్యంతో మరో సంగీత దర్శకుడు రమేష్ నాయుడును తెలుగు సినిమాకు పరిచయం చేశారు. ఎంతో మంది నటీనటులు, దర్శకులను తెలుగు చిత్ర సీమకు పరిచయం చేసిన ఘనత కృష్ణవేణికి దక్కుతుంది. కృష్ణవేణి పుస్తకాలతో పాటు కథలను కూడా బాగా చదివేవారు. కథ, సంగీతం ఇత్యాది ప్రతి అంశంలో ఆమె ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతూ భర్తతో పాటు స్టూడియో బాధ్యతలు కూడా చూసుకునేవారు.

**ఎన్టీఆర్‌కు తొలి సినిమా అవకాశ మిచ్చిన కృష్ణవేణి**


ఎన్టీఆర్ మద్రాసు వెళ్లిన పిదప ఎల్వీ ప్రసాద్ అప్పటి ప్రముఖ నటి, నిర్మాత కృష్ణవేణిని పరిచయం చేశారు. ఆమె ఎన్టీఆర్‌ను తమ సినిమాలో తీసుకుంటు న్నట్లు అభినందించి రెండు వేలరూపాయల పారితోషికం ఇస్తామని, ప్రస్తుతం రూ. 250 చెక్కును అడ్వాన్స్‌గా తీసుకోమని ఇచ్చారు. ఏ ముహూర్తాన కృష్ణవేణి ఎన్టీఆర్‌కు ఆ మొత్తం అందించారో కానీ తరువాతి రోజుల్లో సూపర్ స్టార్ గా దక్షిణాదిలోనే అత్యధిక పారితోషికం పుచ్చుకొనే స్థాయికి ఎన్టీఆర్ చేరారు. అందుకే కృష్ణవేణిది లక్కీ హ్యాండ్ అని అప్పటి సినీ జనం అంటూ ఉండేవారు. అంతేకాకుండా సినిమా నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టాలని అనుకునేవాళ్లకు కృష్ణవేణి చేతుల మీదుగా డబ్బులు తీసుకుంటే కలిసొస్తుందని బాగా నమ్మేవారు. ఆ నమ్మకంతోనే చాలా మంది హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని కృష్ణవేణి నివాసానికి వచ్చి మరీ ఆమెను ప్రత్యేకంగా పరామర్శించి వెళ్లేవారు. నాడు నటీనటులకు కృష్ణవేణి జీతం రూపంలో డబ్బులిచ్చేవారు. మనదేశం చిత్రానికి ఎల్వీ ప్రసాద్‌కు 15 వేల రూపాయలిచ్చిన కృష్ణవేణి 'చక్రధారి' చిత్రానికి నాగయ్యకు అత్యధికంగా 90 వేల రూపాయలు జీతంగా ఇచ్చారు. అలాగే 'కీలుగుర్రం' సినిమాకు అక్కినేనికి 10 వేలు ఇచ్చారు. ఆ డబ్బుతో నాగేశ్వర్‌రావు తొలిసారిగా కారు కొనుక్కోవడం విశేషం.

అలా ఎన్టీఆర్‌కు తొలి అవకాశాన్ని తొలితరం నిర్మాత, నటి కృష్ణవేణి ద్వారా 'మనదేశం' చిత్రంలో వచ్చింది. ఎన్టీఆర్‌ను తెలుగు తెరకు పరిచయం చేసిన కృష్ణవేణి గురించి ఈతరం వారికి కొంతైనా తెలియాల్సిన అవసరం ఉంది. ఆరోజులో స్టార్‌డమ్ ఉన్న హీరోయిన్ కృష్ణవేణి, ఆమె గాయని కూడా. ఆ తరువాత నిర్మాతగా మారారు. రాజమహేంద్రవరానికి చెందిన కృష్ణవేణి నాలుగేళ్ల వయస్సులోనే రామదాసు నాటికలో కమలపాత్రలో నటించారు. అది చూసిన దర్శకుడు సి. పుల్లయ్య సతీ అనసూయ పాత్రలో కృష్ణవేణిని తీసుకున్నారు.

'మన దేశం' చిత్రంలో కృష్ణవేణి హీరోయిన్‌గా నటించగా ఆమె సరసన నాగయ్య, సి.హెచ్. నారాయణరావు ప్రధాన పాత్రలను పోషించారు. ఇలాంటి అనువజ్ఞులైన పెద్ద నటులతో ఎన్టీఆర్ ఎలా నటిస్తారో? అని అప్పట్లో అందరూ అనుకున్నారు. ఆయన ఎటువంటి బెరుకు లేకుండా తన పాత్రకు న్యాయం చేశారు. మహానటుడు ఎన్టీఆర్‌ను తెలుగు తెరకు పరిచయం చేసిన కృష్ణవేణి పేరు చరిత్రలో నిలిచిపోయింది. 'మనదేశం' చిత్రానికి ఘంటసాల సంగీతం సమకూర్చారు. రేలంగి ఇందులో పోలీస్ వెంకటస్వామి పాత్రలో కనిపించారు. ఇందులోని పాటలు అప్పట్లో జనం నోళ్లలో విశేషంగా చిందులు వేశాయి. తరువాతి రోజుల్లో దర్శకుడిగా మంచి పేరు సంపాదించిన తాతినేని ప్రకాశరావు ఈ సినిమాలో బిట్ రోల్ లో కనిపించారు.

అలా సినీ రంగంలో అడుగు పెట్టిన ఆమె 13 సంవత్సరాలకు కథానాయకిగా మారారు. 'గొల్లభామ' చిత్రంలో కృష్ణవేణి అందచందాలకు ఆ కాలంలో ప్రేక్షకులు నీరాజనం పట్టారు. ఆమె 1936లో అనసూయ, 1937లో తుకారాం, 1938లో కచదేవయాని చిత్రాలలో నటించారు. మద్రాసు వచ్చిన కృష్ణవేణి మీర్జాపురం రాజా నిర్మించిన భోజకాళిదాసులో రెండవ కథానాయకిగా నటించారు. రాజా వారి పరిచయం వివాహానికి దారితీసింది. 1940లో ఈమె వివాహం నాటి సుప్రసిద్ధ దర్శక, నిర్మాత మీర్జాపురం రాజావారితో జరిగింది. వీరిద్దరి మధ్య వయస్సులో 29 సంవత్సరాల తేడా ఉంది. ఆ రోజుల్లో ఎక్కువ పారితోషికం తీసుకున్న నటి కృష్ణవేణి. 'ధర్మాంగద' అనే చిత్రానికి రూ. 45 వేలు తీసుకున్నారు. ఆమెతో సరిసమానంగా పారితోషికం తీసుకున్న మరో నటీమణి భానుమతి ఈమె నటించిన చివరి చిత్రం 1952లో నిర్మించిన 'సాహసం'. ఇందులో హీరోగా అప్పటి మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన కోన ప్రభాకరరావు. ఇంత పేరు ప్రఖ్యాతులున్న కృష్ణవేణి హీరోయిన్‌గానే చిత్ర పరిశ్రమ నుండి విరమించుకున్నారు.

తెలుగు తెరకు ఆణిముత్యం లాంటి ఎన్టీఆర్‌ను పరిచయం చేసిన కృష్ణవేణిని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనాఉంది. నటిగా ఉన్న ఆమె నిర్మాతగా మారి 1949లో 'మనదేశం' చిత్రాన్ని కె.ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో నిర్మించాలని తలపెట్టారు. ఆ సమయంలో ప్రకాశరావు 'ద్రోహి' అనే చిత్రా నికి దర్శకత్వం వహిస్తున్నారు. అందువల్ల 'మనదేశం' చిత్రానికి దర్శకుడిగా ఎల్వీ ప్రసాద్‌ను ఎంపిక చేశారు. ఈ చిత్రంలో నెగెటివ్ షేడ్ ఉన్న పోలీస్ ఇనిస్పెక్టర్ పాత్ర కోసం నూతన నటుడిని వెతుకుతుంటే ఎల్వీ ప్రసాద్ ఆ పాత్రకోసం ఎన్టీఆర్‌ని తీసుకుని వచ్చారు. అప్పట్లో జానపదాలు, సాంఘిక చిత్రాలు ముమ్మరంగా నిర్మిస్తున్నారు. ఈ తరుణంలో జాతీయోద్యమానికి సంబంధించిన ఇటువంటి చిత్రాన్ని ఎవరు ఆదరిస్తారు? అని కొందరు భయపెట్టారు. అటువంటివి పట్టించు కోకుండా కృష్ణవేణి తన భర్తతో కలిసి కుమార్తె అనురాధ పేరుతో ఎంఆర్‌ఏ ప్రొడక్షన్స్ ప్రారంభించి నిర్మాతగా మారి 'మనదేశం' చిత్రాన్ని నిర్మించాలని నిర్ణయించారు. అలా కృష్ణవేణి ద్వారా ఎన్టీఆర్ 'మనదేశం' చిత్రంలో తెలుగు తెరకు పరిచయమయ్యారు. ఈ విధంగా ఎన్టీఆర్‌ను తెలుగు తెరకు పరిచయం చేసే అదృష్టాన్ని కృష్ణవేణి దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వర రావుతో అప్పట్లో సంచలనాత్మకమైన చిత్రం 'కీలుగుర్రం'తో పాటు దాదాపు 15 చిత్రాలను నిర్మించారు. 'మన దేశం' చిత్రంలో కృష్ణవేణి హీరోయిన్‌గా నటించగా ఆమె సరసన నాగయ్య, సి.హెచ్. నారాయణరావు ప్రధాన పాత్రలను పోషించారు. ఇలాంటి అనువజ్ఞులైన పెద్ద నటులతో ఎన్టీఆర్ ఎలా నటిస్తారో? అని అప్పట్లో అందరూ అనుకున్నారు. ఆయన ఎటువంటి బెరుకు లేకుండా తన పాత్రకు న్యాయం చేశారు. మహానటుడు ఎన్టీఆర్‌ను తెలుగు తెరకు పరిచయం చేసిన కృష్ణవేణి పేరు చరిత్రలో నిలిచిపోయింది. 'మనదేశం' చిత్రానికి ఘంటసాల సంగీతం సమకూర్చారు. రేలంగి ఇందులో పోలీస్ వెంకటస్వామి పాత్రలో కనిపించారు. ఇందులోని పాటలు అప్పట్లో జనం నోళ్లలో విశేషంగా చిందులు వేశాయి. తరువాతి రోజుల్లో దర్శకుడిగా మంచి పేరు సంపాదించిన తాతినేని ప్రకాశరావు ఈ సినిమాలో బిట్ రోల్ లో కనిపించారు. ఇలా పలు విశేషాలతో రూపొందిన 'మనదేశం' చిత్రం 1949 నవంబర్ 24న విడుదలయింది. ఈ చిత్రానికి ప్రముఖ బెంగాలీ రచయిత శరత్ చంద్ర ఛటోపాధ్యాయ్ రాసిన 'విప్రదాస్' ఆధారం. ఆ కథకు ఎల్వీ ప్రసాద్ స్క్రీన్ ప్లే రాయగా, సముద్రాల సీనియర్ మాటలు, పాటలు పలికించి ఆకట్టుకున్నారు. నటుడిగా, రాజకీయ నేతగా ఎన్టీఆర్ అందుకోని ఎత్తులు లేవు. అంత గొప్ప వ్యక్తిని తెలుగు తెరకు పరిచయం చేసిన నిర్మాతగా కృష్ణవేణి పేరు తెలుగు సినిమా రంగంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. కృష్ణవేణి అనేక పురస్కారాలను అందుకున్నారు. తెలుగు సినిమా పరిశ్రమకు కృష్ణవేణి చేసిన జీవితకాలపు కృషిగాను 2004లో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిష్ఠాత్మక రఘుపతి వెంకయ్య పురస్కారాన్ని అందుకున్నారు.




**– షేక్ అబ్దుల్ హకీం జాని,**
తెనాలి. 9949429827.

(గత వారం తరువాయి)



భక్తి రస గీతాలు

భక్తి రస గీతాలు రాయడంలో దాశరథిది అందెవేసిన చేయి. రంగులరాట్నం (1967) చిత్రంలో 'నడిరేయి ఏ జామునో స్వామి నిను జేర దిగివచ్చునో', రాము (1968) చిత్రంలో 'రారా కృష్ణయ్య! రారా కృష్ణయ్య!' మేనకోడలు (1972) చిత్రంలో 'తిరుమల మందిర సుందరా' ఇత్యాది భక్తి గీతాలు అందరినీ అలరించాయి. ట్యూన్‌కు అనుగుణంగా కూడా పాటలు రాయడంలో దాశరథి అందెవేసిన చేయి. 1966లో ఆత్మగౌరవం చిత్రంకు రష్యన్ ట్యూన్‌కు అనుగుణంగా పాట రాసి భళా అనిపించుకున్నారు. 1964లో విడుదలైన మూగమనసులు చిత్రంలో గోదారి గట్టుంది గట్టుమీద సెట్టుంది పాటను ఒక తమిళ ట్యూన్‌కు జానపద శైలిలో రాశారు.

వీణ పాటల స్పెప్రషలిస్ట్

దాసరథి రచించిన అనేక పాటలు వీణ ప్రధాన వాద్యంగా విజయం సాధించాయి. దాంతో వీణ పాటల స్పెషలిస్ట్‌గా ఆయన ప్రసిద్ధి చెందారు. ఆత్మీయులు (1969) చిత్రంలో 'మదిలో వీణలు మ్రోగే ఆశలెన్నొ చెలరేగే', అమాయకురాలు (1971) చిత్రంలో 'పాడెద నీ నామమె గోపాలా' పాటలు అందరినీ అలరించాయి.

దేశభక్తి గీతాలు

దాసరథి అనేక దేశభక్తి గీతాలు కూడా రచించారు. పదండి ముందుకు (1982) చిత్రంలో రాసిన 'మేలుకో సాగిపో బంధనాలు తెంచుకో', మనసు మాంగల్యం (1971) చిత్రంలోని 'ఆవేశం రావాలి ఆవేదన కావాలి' పాటలు అభ్యుదయ పంథాలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించాయి.


ప్రణయ గీతాలు

దాసరథి ప్రణయ గీతాలు రాయడంలో తన ప్రత్యేకతను చాటుకున్నారు. మంచి మనసులు (1962) చిత్రంలో 'నన్ను వదలి నీవు పోలేవులే అది నిజములే', చదువుకున్న అమ్మాయిలు (1962) చిత్రంలో 'వినిపించని రాగాలే కనిపించని అందాలే', కన్నెవయస్సు (1973) చిత్రంలో 'ఏ దివిలో విరిసిన పారిజాతమో', పూజ (1975) చిత్రంలో 'ఎన్నెన్నో జన్మలబంధం నీదీ నాదీ', గూడుపుఠాణి (1972) చిత్రంలో 'తనివితీరలేదే నా మనసు నిండలేదే' ఇత్యాది ప్రణయ గీతాలను నేటి తరం ప్రేక్షకుల్ని సైతం అలరిస్తున్నాయి.


లలిత గీతాల్లోనూ మేటి మనోహరమైన ఊహలతో, మంజులమైన శబ్దాలతో దాశరథి రాసిన లలిత గీతాలు ఎన్నో. రేడియో ముఖంగా ప్రసారమైన ఆ పాటలు ఇప్పటికీ మన తలపుల్లో నిలిచిమాధుర్యాన్ని పంచుతున్నాయి. ఘంటసాల గొంతులో జాలువారిన 'తలనిండ పూదండ దాల్చిన రాణీ మొలక నవ్వుల తోడ మురిపించబోకే' అనే ప్రణయగీతం మన చెవుల్లో ఇప్పటికీ మార్మోగుతూ ఉంటుంది. అదిగో నల్లని మెయిలూ, అదిగో చల్లని మెయిలూ ఈ పాట చిత్తరంజన్ మెత్తని గొంతుతో నేర్పిస్తుంటే సంగీత విద్యార్థులు పాడుతుంటే వినటం ఎంతో హాయి గొలిపేది. దాశరథి అద్భుతమైన బాలసాహిత్యాన్ని సృజించాడు. 'తల్లీ భారతి వందనం నీ ఇల్లే మా నందనం' అని పిల్లల కోసం రాసిన దేశభక్తి గీతం బడుల్లో ప్రార్థనా గీతంగా పాడుకున్నారు.

ముక్కుసూటిగా మాట్లాడటం దాశరథి నైజం. కేవలం ప్రతిభ ద్వారానే గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్థాన కవిగా నియమించి దాశరథికి సముచిత స్థానం కల్పించింది. 1976లో ఆగ్రా విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ లేబర్ పట్టాతో సత్కరించింది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి 1977 నుంచి 1983 వరకు ఆయన కొనసాగారు. ఆయన చేసిన కృషికి ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. 1987లో అమెరికా గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంస్థ నుండి ఆంధ్ర కవితాసారధి బిరుదును పొందారు. ఇది జరిగిన కొద్దిరోజులకే 1987 నవంబర్ 5 న దాశరథి కన్నుమూశారు. బతికింది 62 ఏళ్ళే అయినా వెయ్యేళ్ల కీర్తి తెచ్చుకున్నారు.

# దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సంవత్సర ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక కథనం



శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం డిలిట్‌తో సత్కరించింది. కవిసింహం, అభ్యుదయ కవితా చక్రవర్తి, ఆంధ్రా కవితా సారథి అనే బిరుదులను ఆయన సాధించారు. తెలుగు సమాజంలో, ప్రధానంగా తెలుగు సాహిత్యంలో ప్రత్యేక పరిచయం అవసరం లేని ప్రముఖ కవి దాశరథి. కొందరి దృష్టిలో అభ్యుదయకవిగా, మరికొందరి దృష్టిలో అద్భుత సినీ గేయ కవిగా, మొత్తం మీద అందరి దృష్టిలో ప్రముఖ కవిగా ఆధునిక తెలుగు సాహిత్యలో పేరుగడించిన వ్యక్తి దాశరథి. ఆయన ఒక సమున్నత వ్యక్తిత్వం గల కవి. పీడిత ప్రజలకోసం ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్నవారు. . బహుశా ఆధునిక తెలుగు సాహిత్యం తొలినాళ్ళలో ఆనాటి ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా అభ్యుదయ మార్గంలో సాహితీ సృజన చేస్తూ, దాని ఫలితంగా పాలకుల నిర్బంధానికి గురై జైలు శిక్ష కూడా అనుభవించిన తెలుగు కవి దాశరథి మాత్రమేనని అనడం అతిశయోక్తి కాదు. అనేక మంది అభ్యుదయ కవులు, రచయితల వలె దాశరథి కూడా తన రచనలన్నింటా ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు, సామాజిక దురాచారాలు, సాంస్కృతిక రుగ్మతలపై అక్షర బాణాలు ఎక్కుపెడుతూనే, మరొక ప్రధానమైన అంశాన్ని తన రచనల ద్వారా ప్రబోధించారు. భాష, భావం రెండింటిని తగుపాళ్ళలో ఉపయోగించిన కవి దాశరథి. 'నేను క్షోభలోంచే రాస్తుంటా– క్షోభ లేంది రాయలేను. క్షోభ, ఉద్వేగం కలిసి నాతో ఏవేవో రాయించాయి. జైల్లో, రైల్లో, తోటలో, బాటలో, కత్తుల్లో, పూ గుత్తుల్లో, ఆశలో, ఓటమిలో రాశాను. తెలంగాణ పుటలు విప్పి, మనిషి మనిషి పద్య పంక్తులు చదివి, పంక్తుల గర్భంలోకి దిగి భయాలను విస్మయాలను చూసి గుండెలతో పోట్లాడి రాశాను. పోరాటం నుండి కళ పుడుతుందని నమ్ముతున్నాను. నా జీవితమే పోరాటం, నేను ఆశావాదిని, నాకు నిరాశ లేదు. నా ధ్యేయం ప్రజాస్వామ్య సామ్యవాదం' అని ఘంటాపథంగా చెప్పిన దాశరథి ఆశయాన్ని ముందుకు తీసుకుని పోవలసిన బాధ్యత ఈ తరంపై ఉంది. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని గర్వంగా ప్రకటించి నేటి ఉద్యమాలకు సైతం ప్రేరణనందిస్తున్న కవి దాశరథి. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన భావుకుడు, పండితుడు, విప్లవకారుడు, అనువాదకుడు, ఆకాశవాణి ప్రయోక్త, విఖ్యాత సినీ గీత రచయిత, పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన దాశరథి ప్రాతఃస్మరణీయులు. ఈ ఏడాది దాశరథి శత జయంతి సంవత్సరం. ఇంతటి ఘన చరిత్ర కలిగిన దాశరథి కృష్ణమాచార్య శత జయంతిని ప్రభుత్వ పర్యవేక్షణలో ఘనంగా జరిగితే బాగుంటుందని అభిమానులు, శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు.



**– షేక్ అబ్దుల్ హకీం జాని, తెనాలి.**



అందమైన క్రీమ్-కలర్ వన్ పీస్ లో తేజస్వి తన చక్కటి గ్లామర్ ను ప్రదర్శించింది. క్లీవేజ్ నెక్ లైన్ తో తేజస్వి స్టన్నింగ్ ఫోజులు నెటిజన్ల చూపు తిప్పేస్తున్నాయి.బిగ్ బాస్ సీజన్ 2 ద్వారా ఫుల్ పాపులరైన బ్యూటీ.. ఫేమ్ తో పాటు ట్రోలింగ్ కూడా భారీగానే ఎదుర్కొంది. తరచూ సోషల్ మీడియా సరికొత్త ఫ్యాషన్ లుక్స్ తో ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంటున్న బ్యూటీ. ప్రస్తుతం 'ఆహా' లో కాకమ్మ కథలు అనే సెలెబ్రెటీ టాక్ షోతో సందడి చేస్తున్న నటి. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్, మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు సినిమాల్లో నోటబుల్ క్యారెక్టర్స్ చేసిన తేజస్వి. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో 'ఐస్ క్రీమ్' సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025





పాయల్ రాజ్‌పుత్ ప్రస్తుతం తెలుగు తెరపై ఎక్కువగా సందడి చేయడం లేదు. మంగళవారం అంటూ మంచి చిత్రాన్ని తన ఖాతాలో వేసుకుంది. నటిగానూ మెప్పించే ప్రయత్నం చేసింది. కానీ పాయల్‌కు మళ్లీ ఓ మంచి ఆఫర్ రాలేదనిపిస్తోంది. వెంకటలచ్చిమి అనే ప్రాజెక్టులో పాయల్ అయితే నటిస్తోంది. ఈ మధ్యే మంగళవారం సీక్వెల్‌కు సంబంధించిన రూమర్లు వచ్చాయి. అయితే ఈ రెండో పార్టులో మాత్రం పాయల్ నటించడం లేదని, ఆమె పాత్రతో సంబంధం లేదని అంటున్నారు.


సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర





రుహాని శర్మ

స్వేచ్ఛ దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com



ఆయేషాఖాన్ బుల్లితెరపై తిరుగులేని నటి. ఈమె టాలీవుడ్‌పై కన్నేసింది. కావల్సినంత అందం ఈమె సొంతం.కాకపోతే గ్లామర్ ఇండస్ట్రీలో తనకంటూ ఇమేజ్ క్రియేట్ చేసుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలో వచ్చిన ప్రతీ అవకాశాన్ని అంది పుచ్చుకుంటుంది. ప్రస్తుతం ఓ మూవీ చేస్తోంది. ఉత్తరాదికి చెందిన ఈ బ్యూటీ నటిగా మాత్రమే కాకుండా మోడల్‌గా సుపరిచితం. ఐదేళ్ల కిందట ఏక్తాకపూర్ ద్వారా టెలివిజన్ షోలో ఎంట్రీ ఇచ్చింది ఆయేషా.ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. గతేడాది హిందీ బిగ్‌బాస్-17లో కంటెస్టెంట్ కూడా. రెండేళ్ల కిందట ముఖ చిత్రం ద్వారా టాలీవుడ్ ద్వారా గ్లామర్ ఇండస్ట్రీకి అడుగుపెట్టేసింది. ఆ తర్వాత ఓం భీమ్ బుష్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మనమే వంటి సినిమాలు చేసింది. కాకపోతే తన మార్క్ చూపించలేకపోయింది. సరైన హిట్ కోసం తహతహలాడుతోంది.



రశ్మిక మందన్న పాన్ ఇండియా స్థాయిలో సాధిస్తున్న విజ యాలు సర్‌ప్రైజ్ చేస్తున్నాయి. ఈ విజయాలతో బాలీవుడ్ హీరోయిన్స్‌ను మించిన క్రేజ్ సొంతం చేసుకుంటోంది రశ్మిక. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ అందుకుంటూ హీరోయిన్‌గా నెంబర్ వన్ పొజిషన్‌కు వెళ్లింది. ఆమె రీసెం ట్‌గా మూడు బిగ్గెస్ట్ హిట్స్ దక్కించుకుంది. రణ్‌బీర్ కపూర్ సరసన నటించిన యానిమల్, అల్లు అర్జున్‌కు జోడీగా చేసిన పుష్ప 2, వికీ కౌశల్‌తో కలిసి నటించిన ఛావా ఘన విజయాలు సాధించాయి. ఈ మూడు చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకుంది రశ్మిక మందన్న. ముగ్గురు స్టార్ హీరోలతో మూడు బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన రశ్మికకు సోషల్ మీడియాలో అప్రిషియేషన్స్ దక్కుతున్నాయి. ఈ సక్సెస్ లు కొనసాగిస్తూ ప్రస్తుతం తన క్రేజీ లైనప్ కంటిన్యూ చేస్తోంది రశ్మిక. సల్మాన్ ఖాన్ సరసన సికిందర్, నాగార్జున, ధనుష్ హీరోలుగా దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న కుబేర సినిమాలతో తో పాటు ది గర్ల్ ఫ్రెండ్ మూవీలో నటిస్తోంది.



సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ కు భారీగా డిమాండ్ ఉంటుంది. ఒకొక్క సినిమాకు కొంతమంది మూడు నుంచి నాలుగు కోట్లు తీసుకుంటున్నారు. మరికొంతమంది 10 నుంచి 20కోట్ల వరకు కూడా తీసు[illegible]న్నారు. అ[illegible]షల్ సాంగ్స్ కు కూడా భారీగానే డిమాండ్ చేస్తున్నారు. ఈ బ్యూటీ ఒక్క సాంగ్ కు ఏకంగా రెండు కోట్లకు పైగా వసూల్ చేస్తుంది. సినిమా తారల డిమాండ్ రోజు రోజుకు పెరిగిపోతుంది. ఇప్పుడు ఒకొక్కరు కోట్ల రూపాయిలు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. హీరోయిన్స్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ కోట్లు డిమాండ్ చేస్తున్నారు. స్టార్ డమ్ ను బట్టి రెమ్యునరేషన్ అందుకుంటున్నారు అందాల భామలు. అలాగే పై ఫొటోలో కనిపిస్తున్న ముద్దుగుమ్మ కూడా.. చాలా మందిలానే ఈ చిన్నది కూడా ఇండస్ట్రీకి రాక ముందు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. పడరాని పాట్లు పడింది. మొత్తానికి సక్సెస్ అయ్యింది. ఇప్పుడు కోట్లల్లో రెమ్యునరేషన్ అందుకుంటుంది. ఇంతకూ ఈ బ్యూటీ ఎవరో తెలుసా.? తన అందంతో దేశాన్నే ఊపేసింది ఆమె. చూడచక్కని రూపంతో ఆకట్టుకునే ఆ భామ డాన్స్‌ల్లో తోపు ఎవరో గుర్తుపట్టారా.? స్టేజ్ పై ఆమె డాన్స్ చేస్తే అలా చూస్తూ ఉండిపోవాల్సిందే. ఆ బ్యూటీ మన రెబల్ స్టార్ ప్రభాస్ తో ఆడిపాడింది. ఆమె మరెవరో కాదు నోరా ఫతేహి. బాలీవుడ్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది నోరా ఫతేహి. నోరా ఫతేహికి దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు.



పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్ , సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ క్రియేటివ్ ప్రమోషన్స్‌తో ఆడియన్స్‌ని అలరించారు. షూటింగ్ ని లైవ్ ద్వారా ప్రేక్షకులకు చూపించారు. షూటింగ్ ని లైవ్‌లో ఇవ్వడం ఇదే తొలిసారి. లైవ్ షూటింగ్ ద్వారా సినీ ప్రేక్షకులు సరికొత్త అనుభూతిని అందించారు మజాకా మేకర్స్.

ఈ సంద ర్భంగా హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇంతదూరం వచ్చిన మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. మేము క్రియేటివ్ గా ప్రమోషన్స్ చేయాలని భావించాం. కానీ ఇంత ఎండలో చాలా దూరం ప్రయాణం చేసి ఇక్కడకి వచ్చి మాకు సపోర్ట్ చేసినందుకు చాలా థాంక్ యూ. ఇది ఫస్ట్ ఎవర్ లైవ్ షూట్ ప్రెస్ మీట్ అని చెబుతుంటే నాకు చాలా సర్ ప్రైజ్ గా అనిపించింది. చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇది. వన్ మంత్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేస్తున్నాం.





రుహానీ శర్మ పరిచయం అవసరం లేదు. చిలసౌ చిత్రంలో సుశాంత్ సరసన నాయికగా నటించింది. మొదటి సినిమాతోనే ఈ బ్యూటీ తనదైన నట ప్రతిభతో ఆకట్టుకుంది. ఆ తర్వాత ‘డర్టీ హరి’ లాంటి బోల్డ్ మూవీలో అద్భుత పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకుంది. హిట్ - ది ఫస్ట్ కేస్ చిత్రంలో మరోసారి ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంది. తెలుగు-తమిళంలో వరుసగా అవకాశాలు అందుకుంది. నేచురల్ బ్యూటీ రుహానీ సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్ ని ఆస్వాధిస్తోంది. ఈ హిమచల్ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లతో అగ్గి రాజేస్తోంది. రుహానీ తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. ఈ భామ బ్లేజర్ లో మరోసారి తనలోని బోల్డ్ యాంగిల్ ని బయటపెట్టింది. భారీతనం నిండిన బ్లేజర్ ధరంచిన రుహానీ థై సొగసుల్ని ఎలివేట్ చేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో వైరల్‌గా షేర్ అవుతోంది. రుహానీ ఈ గెటప్‌లో స్టన్నింగ్ అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. ”వెలుగు నీడల మధ్య కొట్టుకు పోవడం, ఆలోచనలు కవిత్వంగా మారడం...” అంటూ ఈ ఫోటోషూట్ కి రుహానీ పోయెటిక్ క్యాప్షన్ ఇచ్చింది.కెరీర్ మ్యాటర్ కి వస్తే... రుహాని తదుపరి %-%మీట్ క్యూట్%-% అనే సిరీస్ లో నటించింది. అలాగే యోడ్లీ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ‘ఆగ్రా’ అనే చిత్రంతో బాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. ఈ సినిమాలో బోల్డ్ పెర్ఫామెన్స్ కి సంబంధించిన క్లిప్స్ ఇటీవల లీకయ్యాయి. దీనిపై చాలా మంది షాక్ కి గురవ్వడమే గాక ఈ సిరీస్ వివాదాల గురించి చర్చించుకున్నారు. ముఖ్యంగా సాఫ్ట్ గా కనిపించే రుహానీ ఇలాంటి బోల్డ్ సీన్స్ లో నటించడం చర్చకు వచ్చింది. రుహానీ ఇటీవల టాలీవుడ్ కి దూరమైంది. ఇక్కడ సినిమాలేవీ ప్రకటించలేదు.



మలయాళ క్రైమ్, థ్రిల్లర్, మిస్టరీ చిత్రాలు ఎంత ఉత్కంఠగా సాగుతాయో ప్రత్యేకంగా చెప్పా ల్సిన పని లేదు. ప్రస్తుతం ఇలాంటి ఓ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'రేఖా చిత్రం' సోనీ లివ్‌లో రాబో తోంది. ఈ చిత్రానికి జోఫిన్ టి. చాకో దర్శకత్వం వహించారు. కావ్య ఫిల్మ్ కంపెనీపై వేణు కున్నప్పిల్లి నిర్మించిన ఈ చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పా న్స్ వచ్చింది. మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 75 కోట్ల వసూళ్లను సాధించి రికార్డులు నెలకొల్పింది. మల క్కప్పర ప్రాంతంలో జరిగే ఘటనలు, పోలీసు ఇన్ స్పెక్టర్ వివేక్‌ను కలవరపరిచే ఆత్మహత్య కేసు చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అయితే ఆ కేసుని ఎంతకీ ఛేదించలేకపోతాడు. ఎటు వెళ్లినా కేసు ఓ కొలిక్కి రాదు. చివరకు ఈ కేసు.. మరో కేసుకి లీడ్ ఇస్తుంది. సినిమా షూటింగ్, అందులో మిస్ అయిన ఓ వ్యక్తి.. పాతిపెట్టిన శవం దొరకడం వంటి ఘటనలతో ట్విస్టుల మీద ట్విస్టులు వస్తుంటాయి. గ్రిప్పింగ్ కథనం, ఊహించని మలుపులతో ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగే ఈ చిత్రం సోనీ లివ్‌లోకి మార్చి 7న రాబోతోంది. ఈ సందర్భంగా ఆసిఫ్ అలీ మాట్లాడుతూ.. 'వివేక్ పాత్రకు జీవం పోయడం, ఆ కారెక్టర్‌కు న్యాయం చేయడం నాకు ఓ పెద్ద సవాలుగా అనిపించింది. ఇలాంటి పాత్రలు పోషించడం అంత సులభం కాదు. ప్రేక్షకుల అంచనాలు, ఊహకు అందకుండా ఈ చిత్రం సాగుతుంది. వాస్తవానికి, ఊహకు మధ్య ఆడియెన్స్ నిజాన్ని కనిపెట్టేందుకు ప్రయత్నిస్తూనే ఉంటారు. థియేటర్లలో మా సినిమాకు అద్భుతమైన స్పందన లభించింది. మార్చి 7న సోనీ లివ్‌లోకి మా చిత్రం రాబోతోంది. ఓటీటీ ఆడియెన్స్‌ని కూడా మా సినిమా మెప్పిస్తుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.



# మహారాణిలా నేషనల్ క్రష్

సంభాజీ మహారాజ్ జీవిత కథ. మరాటా చక్రవర్తి ఛత్రపతి శివాజీ కుమారుడు సంభాజీ మహారాజ్. సంభాజీ పాత్రలో బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించగా, మహారాణి యేసుభాయిగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నా నటించింది. ఈ సందర్భంగా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఎమోషనల్ నోట్, ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. రష్మిక తన పోస్ట్‌లో, 'మిమి' సినిమా చూసిన తర్వాత దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్‌కు మెసేజ్ పెట్టానని, ఆ సందర్భమే తనకు 'చావా'లో యేసుభాయి పాత్ర దక్కిందని తెలిపారు. "లక్ష్మణ్ సర్ నాకు కాల్ చేసి, తదుపరి సినిమాలో మీటింగ్‌కు రమ్మని అన్నారు. అది కేవలం కరెక్ట్‌నెస్ అని అనుకున్నా.. కానీ ఆ మీటింగ్ నిజంగానే జరిగింది.



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న “హరి హర వీరమల్లు” చిత్రంతో హీరోయిన్ గా నటిస్తోంది నిధి అగర్వాల్. ఆమె ఫస్ట్ టైమ్ పవర్ స్టార్ తో స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. ఈ సినిమా నుంచి ఈరోజు సెకండ్ సింగిల్ కొల్లగొట్టినాదిరో రిలీజ్ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ నెల 24న ఈ పాట రిలీజ్ చేయబోతు న్నారు. ఈ సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో నిధి అగర్వాల్ బ్యూటిఫుల్ మేకోవర్ తో ఆకట్టుకుం టోంది. పాటలో లిరిక్స్ లాగే ఆడియెన్స్ మనసు కొల్లగొట్టేలా నిధి కనిపి స్తోంది. కొల్లగొట్టినాదిరో పాట రిలీజ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ స్టిల్...నిధి అగర్వాల్ హరి హర వీరమల్లుకు వర్క్ చేసిన ఫస్ట్ డే షూటింగ్ నుంచి తీసినది కావడం విశేషం. పవర్ స్టార్‌తో వర్క్ చేయడం తన కెరీర్ లో మర్చిపోలేని ఎక్సిపీరియన్స్ అని, ఈ సినిమాతో తాను పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులకు మరింతగా చేరువవుతానని నమ్మకంతో ఉంది నిధి అగర్వాల్. మార్చి 28న హరి హర వీరమల్లు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.










PRE RELEASE



సినిమా ప్రత్యేక అనుబంధం

నేటి దినపత్రిక

# సూర్య చిత్ర

www. suryaa.com



ప్రగ్యాజైశ్వాల్